పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి



నెల్లూరు(బారకాసు): పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళాధ్యక్షురాలు, 21వ డివిజన్ కార్పొరేటర్ మొయిళ్ల గౌరి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన యూనిఫారం, సబ్బులు, కొబ్బరి నూనె, చెప్పులు తదితరాలను డివిజన్లోని సచివాలయం వద్ద పారిశుధ్య కార్మికులకు శనివారం ఆమె అందజేశారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జి మొయిళ్ల సురేష్‌రెడ్డి, పార్టీ నేతలు పెంచలనరసారెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, రాజారెడ్డి, వెంకటరత్నం, సాయి, శానిటరీ సెక్రటరీలు తాజ్, తస్లీమ్, రామ్మోహన్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

• ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు రూరల్: నియోజకవర్గంలోని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించడంతో పాటు ఆయా ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. 29వ డివిజన్లోని వెంకటరెడ్డినగర్‌లో రూ.60 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనను శనివారం చేపట్టిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డాక డివిజన్లో రూ.1.5 కోట్లతో రోడ్లు, రూ.58 లక్షలతో డ్రెయిన్ల నిర్మాణాలను పూర్తి చేశామని వివరించారు. పార్టీలతో ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాల లబ్ధిని చేకూరుస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో అరాచక పాలనను పూర్తిగా అణిచేస్తామని.. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఉండేలా మంచి వాతావరణాన్ని తీసుకొస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లోనూ తమ పార్టీని ఆదరించాలని కోరారు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని.. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా తనను గెలిపించాలన్నారు. మేయర్ స్రవంతి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, రైల్వే బోర్డు సభ్యుడు స్వర్ణా వెంకయ్య, నేతలు హరిబాబుయాదవ్, కార్పొరేటర్ సత్తార్, మర్రిపాడు జెడ్పీటీసీ మల్లు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి

భవన నిర్మాణాల్లో బిల్డర్ల పాత్ర కీలకం

నెల్లూరు(బారకాసు): భవన నిర్మాణాల్లో బిల్డర్ల పాత్ర కీలకంగా మారుతోంది. వాస్తవానికి ఏదైనా భవనాన్ని నిర్మించాలంటే ముందు సివిల్ ఇంజినీర్‌ను సంప్రదించి వారిచ్చే ప్లాన్ మేరకు కట్టడాన్ని ప్రారంభిస్తారు. ప్రస్తుత పరిస్థితుల్లో సివిల్ ఇంజినీర్లలో అధిక శాతం మంది బిల్డర్లుగా మారుతున్నారు. వీరంతా ఖాళీ స్థలాల్లో భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, అపార్ట్‌మెంట్లను నిర్మించి వాటిని విక్రయిస్తున్నారు. నగరం రోజురోజుకూ అభివృద్ధి చెందుతున్న తరుణంలో బిల్డర్లందరూ చాలా బిజీ అయిపోయారు. కరోనా అనంతరం నగరంతో పాటు జిల్లాలో రియల్ ఎస్టేట్ బాగా పుంజుకుంది. దీంతో ఎక్కడ చూసినా అపార్ట్‌మెంట్లు, భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. నగరపాలక సంస్థతో పాటు నుడా పరిధిలో దాదాపు వందల సంఖ్యలో వెంచర్లు ఏర్పాటయ్యాయి. బిల్డర్ల ప్లాన్ మేరకు నిర్మాణాలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు.

22 నుంచి దళిత డప్పుల మేళా

నెల్లూరు(బారకాసు): జగనన్న దళిత డప్పుల మేళాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఈ నెల 22 నుంచి 24 వరకు ప్రజాజ్యోతి చైతన్య కళావేదిక అధ్వర్యంలో నిర్వహించనున్నామని వేదిక చైర్‌పర్సన్ రమణమ్మ తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడారు. నగరంలోని పురమందిరంలో నిర్వహించనున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు రోజా, కాకాణి గోవర్ధన్‌రెడ్డి తదితరులు హాజరుకానున్నారని చెప్పారు. భారీగా హాజరై జయప్రదం చేయాలని కోరారు. కళావేదిక కార్యదర్శి వెంకటాద్రి, సభ్యులు కామాక్షమ్మ, చక్రపాణి పాల్గొన్నారు.

ఉత్తర్వుల రద్దుకు వినతి

నెల్లూరు (టౌన్): విద్యా, వసతి దీవెనకు సంబంధించి తల్లి, విద్యార్థి పేరుతో జాయింట్ అకౌంట్ ఉండాలనే ఉత్తర్వులను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి హర్ష, శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నిబంధన కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు.

భారత్ విజేతగా నిలవాలని కాంక్షిస్తూ..

నెల్లూరు(బృందావనం): అహ్మదాబాద్‌లో నిర్వహించనున్న ప్రపంచ కప్ క్రికెట్ ఫైనల్స్‌లో భారత్ జట్టు విజయం సాధించాలని కాంక్షిస్తూ ప్రపంచకప్ నమూనాతో నగరంలో ఊరేగింపును కార్పెంటర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ప్రపంచకప్ నమూనాను కారుపై తాత్కాలికంగా ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాల్లో ఊరేగింపును నిర్వహించామని ఆయన చెప్పారు. భవన నిర్మాణ కార్మికులు రమేష్, రవీంద్ర, అనిల్, సురేష్, అవినాష్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా పోటీలు



నెల్లూరు(బారకాసు): రేబాలవారివీధిలోని కేంద్ర గ్రంథాలయంలో విజ్ఞాన పోటీలను జిల్లా కేంద్ర గ్రంథాలయ అధ్వర్యంలో షైన్ ఇండియా అకాడమీ సౌజన్యంతో శనివారం నిర్వహించారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమానికి విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. గ్రూప్ - 1, 2కు సిద్ధమవుతున్న వారికి పరీక్షలను నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కుమార్‌రాజా, గ్రంథాలయాధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

సీతారామస్వామి మందిరంలో పూజలు

నెల్లూరు(బృందావనం): కార్తీక మాసాన్ని పురస్కరించుకొని బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో పూజా కార్యక్రమాలను వేడుకగా నిర్వహించనున్నామని మందిర కమిటీ అధ్యక్షుడు అమర్తలూరు వెంకటేశ్వర్లుగుప్తా తెలిపారు. కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆలయంలో శనివారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. చిలుక ఏకాదశిని పురస్కరించుకొని ఈ నెల 24న తులసీ దామోదర కల్యాణం.. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ నెల 26న 1008 ప్రమిదలతో సహస్ర జ్యోతిర్లింగార్చన.. 27న వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం.. డిసెంబర్ 11న శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించనున్నామని వెల్లడించారు. మందిర కమిటీ కార్యదర్శి సోమిశెట్టి వెంకటరత్నం, కోశాధికారి తన్నీరు మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కండక్టర్ గురవయ్య మృతికి సంతాపం



నెల్లూరు సిటీ: ఆర్టీసీ నెల్లూరు రెండో డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న చింతగుంట్ల గురవయ్య మృతికి డిపో మేనేజర్ శివకేశవ్‌యాదవ్ సంతాపం తెలిపారు. ఉడ్‌హౌస్‌సంఘంలో నివాసం ఉంటున్న గురవయ్య కొంత కాలంగా కేన్సర్ వ్యాధితో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ క్రమంలో ఆయన నివాసానికి మేనేజర్ వెళ్లి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మల్లేశ్వరస్వామి సేవలో డీఆర్డీఏ పీడీ

నెల్లూరు(బృందావనం): నవాబుపేటలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామిని డీఆర్డీఏ పీడీ సాంబశివారెడ్డి శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో ఆయన్ను ఆహ్వానించారు.

పక్కాగా రికార్డుల నిర్వహణ

నెల్లూరు(పొగతోట): కార్యాలయాల్లో రికార్డులను పక్కాగా నిర్వహించాలని జెడ్పీ సీఈఓ చిరంజీవి ఆదేశించారు. నగరంలోని జెడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ మండలాల ఏఓలతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల నుంచి వస్తున్న అర్జీలను సకాలంలో పరిష్కరించి ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల వివరాలు తదితర అంశాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని తెలిపారు.

'రేషన్ వాహనాలపై ప్రధాని చిత్రం ఉండాలి'

నెల్లూరు రూరల్: రేషన్ వాహనాలపై ప్రధాని నరేంద్రమోదీ చిత్రాన్ని ఏర్పాటు చేయాలని బీజేపీ నేతలు కోరారు. బీజేపీ జిల్లా కమిటీ పిలుపు మేరకు నెల్లూరు అర్బన్, రూరల్ తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలను శనివారం సమర్పించారు. నెల్లూరు అర్బన్ తహసీల్దార్ నిర్మలానందబాబాకు వినతిపత్రమిచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు.

Notice for Loss of Share Certificate of Shriram Finance Limited (FOR CLAIM FROM IEPF AUTHORITY)

Notice is hereby given that the following share certificate(s) of Shriram Finance Limited (formerly known as Shriram Transport Finance Company Limited) have been lost and the claimant, a legal heir of the deceased share holder is in the process of applying to Investor Education and Protection Fund (IEPF) Authority for refund of the shares and dividends transferred to IEPF

Folio No.	Name of Share Holders(s)	Shares	Share Certificates No(S)	Distinctive Nos. From	Distinctive Nos. To
3146	RADHAIAH TUPILI	50	106151	4723071	4723120
3146	RADHAIAH TUPILI	50	106152	4723121	4723170
3146	RADHAIAH TUPILI	50	133307	5825696	5825745
3146	RADHAIAH TUPILI	50	133308	5825746	5825795
3146	RADHAIAH TUPILI	50	3618	200851	200900
3146	RADHAIAH TUPILI	50	3619	200901	200950
3146	RADHAIAH TUPILI	50	3620	200951	201000
3146	RADHAIAH TUPILI	50	3621	201001	201050
3146	RADHAIAH TUPILI	50	66151	2998071	2998120
3146	RADHAIAH TUPILI	50	66152	2998121	2998170

This notice is being issued as per Schedule III of the Investor Education and Protection Fund Authority (Accounting, Audit, Transfer and Refund) Runes, 2017, as amended from time to time.

The public are hereby warned against purchasing or dealing in any way, with the above share certificates. Any person(s) who has / have any claim in respect of the said share certificate(s) should lodge such claim with evidence to the Company, at its Registered Office, Shriram Finance Company Limited,Sri Towers ,14 A South Phase, Industrial Estate, Guindy, Chennai - 600 032 or to its Share Transfer Agents, Integrated Registry Management Services Private Limited, "Kences Towers", 2nd Floor, No.1 Ramakrishna Street, North Usman Road, T Nagar, Chennai – 600 017, within 15 days publication of this notice, after which no claim will be entertained and the claimant will apply to IEPF for refund of shares and dividends. Any person dealing with the above said shares will be doing so at their own risk.

Place : Nellore AP
Date : 16-11-2023
Name of Claimant : ANURADHA TUPILI
Address of Claimant: 5-1-213, Stonehousepet Nellore 524002, Rkt Home Rebalavari st,